ఏకలవ్యుడు ఏం గురుదక్షిణ ఇచ్చాడో అందరికీ తెలుసు. ప్రస్తుతం ఓ గురువుగారికి శిష్యుడు సమర్పించిన దక్షిణ ఏమిటో అందుకోండి!

# గురుదక్షిణ

వంక సరస్వతి



"ఇంతకీ ఏం చీర తెమ్మంటావు?" విసుగ్గా ధ్వనించింది పాండు రంగంగారి గొంతు.

"ఎన్నిసార్లు చెప్పమంటారు. గుంటూరు జరీ చీరే తీసుకురండి. శైలూని దానత్తగారు రోజూ సాధింపేనట— పెళ్ళైన తరువాత ఒక్క పట్టుచీర కూడా పెట్టలేదని. ఈసారి కనీసం జరీ చీరైనా పెడితే దానికి కాస్త అత్తపోరు తప్పుతుంది. ఆ పైన మీ యిష్టం" అంతకంటె విసుగ్గా అంది పార్వతమ్మ.

"ఏదో చూస్తానులే" అన్నారు పాండు రంగంగారు.

"ఏం మనిషో! [illegible] మనిషి. తనకి తెలియదు. ఒకళ్ళు చెపితే వినరు." భర్త ముందర కాఫీగ్లాసు పెట్టి వంటింట్లోకి వెళ్ళిపోయిందావిడ.

భార్య యిచ్చిన కాఫీ రంగులో వున్న వేడినీళ్ళు తాగి, తలుపు చేరవేసి వీధిలో పడ్డారు పాండురంగంగారు.

నడుస్తున్నా భార్య మాటలే చెవిలో గింగురుమంటున్నాయి ఆయనకి. పండగకి పుట్టింటికి వచ్చిన వారి రెండవ అమ్మాయి శైలజ ఎల్లుండి వెళ్ళిపోతోంది. ఆ పిల్లకి చీర పెట్టడం కోసమే ఈ రాద్ధాంతం అంతానూ. పార్వతి వుత్త పిచ్చిమొద్దు. లేకపోతే తనకి మాత్రం కూతురంటే ప్రేమ లేదూ- అయ్యో. భర్తరిటైరై రెండేళ్ళు దాటింది కదా. ఖరీదైన చీరలు కొనటం కష్టమన్న జ్ఞానం లేదేమిటే దానికి? పోనీ ఎలాగో అప్పుచేసి కొంటేమాత్రం

సాధించే అలవాటున్న అత్తగారు సాధించటం మానుతుందా. యింకో దానికోసం సాధిస్తుంది.

ఇంతకీ ఇప్పుడు అప్పు చేసి కొంటున్నాడు కాబట్టి, సాధ్యమైనంత తక్కువ అప్పుచెయ్యాలని తన అభిప్రాయం. ఎలాగూ అప్పు చేసే కొంటున్నారు కదా. ఆ కొనేదేదో మంచిదే కొనకూడదా?" అంటుంది పార్వతమ్మ. తన మాట వినడని పార్వతికి ఉక్రోషం—అయినా ఈ ముప్పై ఏళ్ళ కాపురంలో భార్యమాట ఒక్కనాడైనా విన్నాడూ?

తనని తానే ప్రశ్నించుకున్న పాండురంగం గారికి అప్రయత్నంగానే నవ్వు వచ్చింది.

"ఏమిటి మాస్టారూ మీలో మీరే నవ్వుకుంటున్నారు? అంటూ ఎదురుగా వచ్చి - నిలబడ్డ యువకుడి వైపు ప్రశ్నార్థకంగా చూశారాయన కళ్ళజోడు సవరించుకుంటూ.

"నమస్కారం మాస్టారూ. నన్ను గుర్తు పట్టలేదా?" మళ్ళీ అన్నాడతను.

"ఎవరూ" అంటూ కనుబొమ్మలు ముడివేసిన ఆయన, ఆ వ్యక్తిని పరీక్షగా చూసి "ఓ. నువ్వు వెంకట్రావు కదూ. భలేవాడివే. నిన్ను మర్చిపోతారుటోయ్ ఎవరైనా? చిన్నప్పుడు స్కూలు ఎగ్గొట్టి అల్లరి చిల్లరిగా నాటకాలంటూ తిరిగే వాడివి. ఏం చేస్తున్నావిపుడు? ఎక్కడ వుంటున్నావు? మీ అక్కయ్య కులాసాగా వుందా?"చాలా సంతోషంగా అడిగారాయన.

రామబాణాల్లా ప్రశ్నలు వేసేస్తున్న మాస్టార్ని ఆశ్చర్యంగా చూశాడతను.

"మా అక్కయ్య లేదు మాస్టారూ.ఏడాదైంది పోయి" భారంగా అన్నాడు.

వినకూడనిది విన్నట్లుగా అప్రసన్నంగా మారిపోయింది మాస్టారి ముఖం.

"అరెరె! జానకి పోయిందా? ఎంత మంచి మనిషి. చిన్న వయసు పాపం. దేముడు నీకు చాలా అన్యాయం చేశాడోయ్ ఎంతవిచిత్రంగా వుంటాయి ఆయన లీలలు! ఈ ప్రపంచమే మాయ. జీవితమే మిధ్య. ఏమీ అనుకోకోయ్. ఈ విషయం తెలియక అడిగాను" చాలా బాధపడుతూ అన్నారాయన.

"లేదు మాస్టారూ. యిందులో అనుకోడానికి ఏముంది. మీకు ఎప్పటికైనా చెప్పవలసిందేకదా. మీరేమీ బాధపడకండి. ఎవరి ఖర్మ వారు అనుభవించక తప్పదు కదా" మాస్టార్నే ఎదురు ఓదార్చాడు వెంకట్రావు.

మళ్ళీ అతనే అన్నాడు "ఇక్కడ ఇన్‌కం టాక్స్ ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తున్నాను మాస్టారు".

ఆనందంగా చూశారాయన "అలాగా. చాలా సంతోషమోయ్. నువ్వింత వృద్ధిలోకి వచ్చినందుకు నా కెంతో గర్వంగా వుంది. మీ అక్కయ్యే వుంటే ఎంత సంతోషించేదో పాపం.... మళ్ళీ బాధగా ధ్వనించింది ఆయన గొంతు.

"ఇంతకీ ఫామీలీతోనె వుంటున్నావా ఇక్కడ? నీ భార్యా పిల్లల్ని మా యింటికి

## గాథావళి:

# తుపాకి గుండ్లు_టపాకాయలు

క్రీస్తు శకం 1931లో జరిగిన రెండవ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్సులో పాల్గొన్న వారినందరినీ, ఒకనాడు బకింగ్‌హామ్ పాలెస్‌లో ఇంగ్లండ్ దేశపు రాజు యిచ్చే విందుకు ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికలోనే అతిథులు ఎటువంటి దుస్తులు వేసుకొని రావాలో కూడా తెలియచేశారు. కాని, మహాత్మాగాంధీ మాత్రం తాను మామూలుగా కొల్లాయితోనే వస్తానని స్టేట్ సెక్రెటరీకి తెలియచేశాడు.



స్టేట్ సెక్రెటరీ ఈ విషయంలో వైస్రాయి సలహా అడుగుతూ ఇండియాకు కేబుల్ పంపించాడు. దానికి జవాబుగా వైస్రాయి "డ్రెస్ కారణంగా మహాత్మాగాంధీని విందుకు రానివ్వకపోతే, ఇండియా ప్రజలకు రోషం వస్తుంది.దానితో పరిపాలన కుంటుపడుతుంది" అని కేబుల్ ద్వారా తెలియచేశాడు. అందువలన రాజు, రాణి మహాత్ముడిని తప్పనిసరిగా కొల్లాయితోనే విందుకు రానివ్వవలసి వచ్చింది.

రాజుకు మాత్రం మహాత్ముడిమీద కోపంగానే వుంది. ఆ విందులో మహాత్ముడిని కలుసుకొని "మీరు యింకా ఇండియాలో అల్లర్లు కొనసాగిస్తూ, ప్రభుత్వంతో సహకరించకుండా వుంటే, మా సైన్యం ఆందోళనకారులను, ఉద్యమకారులను కాల్చి చంపాల్సి వుంటుందని హెచ్చరిస్తున్నాను." అని చెప్పి మహాత్ముడి జవాబు కూడా వినకుండా వేరే అతిథులతో మాట్లాడటానికి వెళ్ళిపోయాడు.

ఆ మరునాడు ఫెడరల్ స్ట్రక్చర్ కమిటీలో యిచ్చిన చరిత్రాత్మకమైన తన ఉపన్యాసంలో "ఇండియాలోని నా బిడ్డలు బ్రిటిష్ బాంబుల్ని, తుపాకి గుండ్లను కేవలం టపాకాయలుగా తలచి తమ ఉద్యమంలో ముందుకు సాగిపోతారు" అని హెచ్చరించాడు. ఫలితంగా ప్రతి స్వాతంత్ర్య సమరవీరుడు బ్రిటిష్ తుపాకులకు గుండె చూపి నిలిచాడు.

—శ్రీనివాసుల‌ః రెడ్డి

మీ అభిమాన తారల
కలర్ ఫొటో రూ. 2/-కే.

మీ అభిమాన తెలుగు, హిందీ నటీనటులు, క్రికెట్ ఆటగాళ్ళ కలర్ ఫొటో కావాలంటే రూ. 2/- ఎం. ఓ. చేయండి. మీ అభిమాన నటీనటుల పది కలర్ ఫొటో స్టాంపులసెట్టు కావల్సినచో రూ. 5/- ఎం. ఓ. చేయండి. ఎం. ఓ. ఫారంమీద మీ అడ్రసు. ఎవరి ఫొటోలు కావాలో స్పష్టంగా వ్రాయండి

మూర్తి. 4-4 91
బిసైడ్స్ రూప్ క్లినిక్. సుల్తాన్ బజార్
హైదరాబాద్-500 001

ఉచితం ఉచితం ఉచితం
తెల్ల మచ్చలు
ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మం వలె నుండిపోవును ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి
ROUND BHAWAN (DS)
P. o KatriSarai (Gaya)

## పాఠకులకు క్రిస్మస్ శుభాభినందనలు!



క్రిస్టమస్ తాత

చిత్రం : వీరశివాజీ, విజయవాడ—4

---

తీసుకురా. మా యిల్లు తెలుసుగా నీకు" అన్నారాయన.

"నాకింకా పెళ్ళికాలేదు మాస్టారూ, ప్రస్తుతం రూం తీసుకుని ఒక్కడినే వుంటున్నాను" సిగ్గుపడిపోయాడు వెంకట్రావు.

"అలాగా" ఆయన మనసులో ఏమూలో ఆనందం.

"వెళ్ళొస్తాను మాస్టారూ, ఒక మిత్రుణ్ణి కలవాలి. రేపాదివారంనాడు మీ ఇంటికి వస్తాలెండి. నమస్కారం. సెలవా మరి" వెళ్ళిపోయాడతను.

వెంకట్రావు గురించే ఆలోచిస్తూ నడుస్తున్న ఆయనకి ఆనందంగానూ, ఆశ్చర్యంగానూ వుంది. ఎంత మారిపోయాడు! చిన్నప్పుడు అర్భకంగా, చామనచాయగా వుండేవాడు. ఇప్పుడు దృఢంగా, పచ్చగా తయారయ్యాడు. ఎంత వినయం. నమ్రత ఏర్పడ్డాయి! ఇలా అనుకోగానే ఆయనకి వారి పెళ్ళికాని మూడవ అమ్మాయి హేమసుందరి గుర్తు వచ్చింది. వెంకట్రావు పక్కన ఈడూ జోడుగా వుంటుంది. వెంకట్రావు చూస్తే కాదనడు. అయినా తన కూతురికేం? బంగారు బొమ్మ. అందుకేగా తన తల్లికి ఆవిడ పేరు పెట్టలేదని కోపం వచ్చినా, పాపకి తగ్గ పేరే పెట్టాడు.

ఈ రోజుల్లో బంగారు బొమ్మకైనా ధర కట్టనిదే ప్రాణం రాదుమరి. ఆ డబ్బేవుంటే తనకిన్ని బాధలెందుకు? ఏదో సర్వీసులో వున్నప్పుడు వున్న ఒక ఎకరం అమ్మి యిద్దరాడపిల్లల పెళ్ళిళ్ళు చేశాడు. ఇంక హేమసుందరికి పెళ్ళెలా అవుతుందనేదే అనుక్షణం ఆయన్ను వేధిస్తున్న సమస్య. పోనీ వెంకట్రావు కట్నం వద్దన్నా, తనకు పెళ్ళిఖర్చు పెట్టగల స్తోమతుకూడా లేదేమరి. అందని పళ్ళకోసం ఆశ అంటే యిదేనేమో — అప్పుడే వెంకట్రావుకి, తన కూతురికి పెళ్ళి కుదిరిపోయినట్లు ఆలోచిస్తున్న తన ఆలోచనలకి తనకే నవ్వు వచ్చింది.

ఊహాలోకంలోంచి బయటపడి తలెత్తేసరికి, ఎదురుగా తాటికాయలంత అక్షరాలతో "వరప్రసాద్ అండ్ సన్స్" బట్టల షోరూం కనిపించింది. పార్వతమ్మ చెప్పింది షాపేననుకుంటూ, దానివైపు అడుగులేస్తూ, యధాలాపంగా లాల్చీజేబులో చెయ్యిపెట్టుకొన్నాడు. ఉలిక్కిపడ్డ ఆయనకి గుండెకాయ జారి కడుపులో పడ్డట్లైంది. తను చేతి రుమాల్లో చుట్టబెట్టిన డబ్బు రుమాలుతో సహా ఎక్కడో, జారిపోయింది. "రండిసార్ రండి" అంటున్న బట్టల షాపు వాళ్ళ అరుపులు వినిపించుకోకుండా, కళ్ళల్లో నీరు తిరుగుతుండగా తిరుగు ముఖం పట్టారాయన. అప్పు తెచ్చిన డబ్బు కాస్తా పోయింది. చీర కొనడం ఎలా? వెంకట్రావు వున్నప్పుడైనా చూసుకొని వుంటే అతనేదైనా సహాయం చేసుండేవాడు. అక్కడికీ భార్య చెబుతూనే వుంది. "అలా మూటకట్టినట్లు జేబు రుమాల్లో ఏమిటి? ఒక పర్సు కొనుక్కోండి" అనీ. తను వింటేనా. నేలకేసే కళ్లు యింతింత చేసుకుని చూస్తూ విచారంగా యింటిముఖం పట్టారు పాండురంగం మాస్టారు.

* * *

సరిగ్గా అదే సమయంలో బార్‌లో టేబుల్‌మీద మోచేతులు పెట్టుకుని కుర్చీలో కూర్చున్న వెంకట్రావు విలాసంగా నవ్వుకున్నాడు. "మాస్టారూ యివ్వాళ గొప్ప సహాయం చేశారు. మెనీ మెనీ థాంక్స్. పొద్దుట్నుంచీ చుక్క గొంతులో పడక ప్రాణం విలవిల్లాడిపోయింది. మీ మేలు రేపటిదాకా మర్చిపోను మైడియర్ పూర్ మాస్టారూ" అంటూ రెండు వదలు పేకలా కలిపి పట్టుకుని వాటిమీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు.

★